




మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం | 15 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9


# విభజించు పాలించు

**ఇదే మోడీ పాలన**

**17న సభకు సోనియా హాజరు**

**కేసీఆర్ ఇక ఎర్రవల్లి నుంచి చెర్లపల్లికే**

**మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య**

సిద్దిపేట, సెప్టెంబర్ 14, మనం న్యూస్ ప్రతినిధిః విభజించి పాలించు... సూత్రంగా మోడీ పాలన సాగుతోందని, సమాజ శ్రేయస్సు కోస ఎంతమాత్రం ఆలోచించకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే పాటుపడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాడని మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. గురువారంనాడు సిద్దిపేట పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించి స్థానిక నాయకత్వానికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా తెలంగాణలో సిడబ్ల్యూసి సమావేశం జరగనుందని, తెలంగాణ విలీన దినోత్సవం రోజునే నిర్వహించే సభ ద్వారా సోనియాగాంధీ తెలంగాణకు దిశా నిర్ధేశం చేయనుందన్నారు. మోడీ రాజకీయాలకే ప్రాధాన్యత ఇవ్వడం తప్పితే సమాజ శ్రేయస్సు కోసం తపించడం లేదని, రాజకీయాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఏ ఒక్క సమావేశంలోనూ తెలంగాణ నేనే తెచ్చానని కేసీఆర్ అనలేదని, ఒక్కడితో రాలేదన్న విషయం కేసీఆర్‌కూ తెలుసన్నారు. కేసీఆర్ అవినీతి పరాకాష్టకు చేరిందని, అవినీతిపరుడంటూ సాక్షాత్తు దేశప్రధాని, హోంమంత్రులే అంటున్నారన్న విషయం తెలిసిందే అన్నారు. అయినా కేసీఆర్‌పై చర్యలెందుకు తీసుకోవడం లేదని, కాస్త ఆలస్యమైతే కావచ్చు కానీ కేసీఆర్ ప్రయాణం మాత్రం ఎర్రవల్లి నుండి చేరుగా చెర్లపల్లికే అన్నారు. ప్రతిపక్షాలకు కలువడు, ప్రజలతో మాట్లాడడు, ప్రజలు తిరగబడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. ఈ సమావేశంలో నాయకులు దరిపల్లి చంద్రం, తాడూరి శ్రీనివాస్ గౌడ్, గూడూరి శ్రీనివాస్, సూర్యవర్మ, గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గంప మహేందర్, ఇమామొద్దీన్, వంగరి నాగరాజు, మీసం నాగరాజు, దేవులపల్లి యాదగిరి, మార్క సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే టెట్



**జిల్లాలో 36 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ**

**నిర్వహణకు అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు**

**గంట ముందే సెంటర్‌కు చేరుకోవాలి**

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్‌ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేస్తుంది. ఇప్పటికే టిజిటి, పిజిటి పోస్టుల భర్తీ పరీక్షలు నిర్వహించి త్వరలోనే ఫలితాలు ఇచ్చే కసరత్తులో ఉండగా తాజాగా డిఎస్సీ ద్వారా నియమించే ఉపాధ్యాయ భర్తీకి అర్హత పొందేందుకు టెట్ పరీక్షను నేడు నిర్వహించనున్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలతోపాటు గజ్వేల్, దుబ్బాక పట్టణాలలో కూడా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పేపర్ – 1 పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్– 2 మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. పేపర్ – 1 8625 మంది అభ్యర్థులు, పేపర్ – 6817 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో 240 మంది అభ్యర్థులు పరీక్ష రాసే విధంగా ఏర్పాట్లు చేశారు. పరీక్ష నిర్వహణకు 36 మంది చీఫ్ సూపరింటెంట్‌లు, 11 మంది రూట్ ఆఫీసర్లు, 198 మంది సూపరిండెంట్‌లు, 660 మంది ఇన్విజిలేటర్లు, మొత్తంగా 941 మంది అధికారులు, సిబ్బందిని నియమించారు. ఇప్పటికే అధికారులకు సమావేశం నిర్వహించి సమాయత్తం చేశారు.

**–టెట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**–పోలీస్ కమీషనర్ శ్వేత**

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్ రాత పరీక్ష జిల్లాలో 34 పరీక్ష కేంద్రాల వద్ద నిర్వహించనుండగా పరీక్ష కేంద్రాల వద్ద సిఆర్‌పిసి 144 సెక్షన్ విధించడం జరిగిందని సిపి శ్వేత తెలిపారు. నేడు జరిగే పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్ని జిరాక్స్ సెంటర్లు, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసివేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రం నుండి 500 మీటర్ల వరకు ప్రజలు ఎక్కడా గుమిగూడవద్దని, కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు.

# వచ్చేది కాంగ్రెస్ రాజ్యమే

**టికెట్ ఎవరికచ్చిన గెలిపించుకోవాలి**

**రూ.15 లక్షలు..2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి**

**దళిత సీఎం ఉత్తమాటేనా**

**బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలు**

**తుక్కుగూడ సభకు తరలిరావాలి**

**మాజీ మంత్రి వి.హన్మంతరావు**

హుస్నాబాద్, సెప్టెంబర్ 14,(మనం న్యూస్)ః రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ రాజ్యమేనని, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తప్పక పరిష్కారం ఉంటుందని మాజీ మంత్రి వి.హన్మంతరావు భరోసానిచ్చారు. తిరగబడదాం.. తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లేచెట్టు చౌరస్తా వరకు చేపట్టిన ర్యాలీలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి

మిగతా 2లో..



## త్వరలో పటాన్‌చెరుకు బాబా రాందేవ్ రాక

**-హరిద్వార్‌లో పతాంజలి సిఈఓ బాలకృష్ణతో భేటీ**

**-ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**




పటాన్‌చెరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః యోగా గురువు బాబా రాందేవ్ అతి త్వరలో పటాన్‌చెరులో పర్యటించనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. హరిద్వార్‌లోని పతాంజలి సంస్థ సిఈఓ బాలకృష్ణతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న యోగ కేంద్రం వివరాలు ఆయనకు వివరించారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వివిధ కార్యక్రమాల ద్వారా యోగా ప్రాముఖ్యతను ప్రజలకువ ఇవరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో అందరికీ ఉపయోగపడేలా యోగా కేంద్రాన్ని నిర్మిస్తున్నామన్నారు. యోగ కేంద్రం ప్రారంభోత్సవానికి బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేయగా ఇందుకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంఓ మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సభను విజయవంతం చేద్దాం

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్**



రామచంద్రాపురం, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహింరగ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేద్దామని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం రోజున రామచంద్రాపురంలో నిర్వహించిన సమావేశానికి సంగారెడ్డి ఎమ్మెల్యే , టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కుగూడలో ఈనెల 17న కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న సిడబ్ల్యూసి సమావేశానికి అందరూ ఏకమై విజయభేరికి హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కాట శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తల సైన్యం భారీగా ఉందని, తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేంత వరకు ప్రతి కార్యకర్త, నాయకులు కష్టపడాలన్నారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ గౌడ్ పార్టీ మీద ఉన్న అభిమానంతో లక్ష రూపాయల చెక్కును కాట శ్రీనివాస్ గౌడ్‌కు సభ విజయవంతానికై అందించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, సుధాకర్ గౌడ్, శశిధర్‌రెడ్డితోపాటు పాల్గొన్నారు.



# వచ్చేది కాంగ్రెస్ రాజ్యమే

మొదటి పేజీ తరువాయి..

ప్రవీణ్‌రెడ్డిలతో కలిసి మాజీ మంత్రి వి.హన్మంతరావు పాల్గొన్నారు. ఆనంతరం రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి.హన్మంతరావు మాట్లాడుతూ తెలంగాణ ఇస్తే సోనియాగాంధీ కాళ్లు కడిగి నెత్తిన నీళ్లు పోసుకుంటాను అన్న కేసీఆర్ మోసం చేసారని ఆయన మండిపడ్డారు. బీజేపీ ఇతర పార్టీలు కాంగ్రెస్‌ది కుటుంబ పాలన అంటుంటే బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని మల్లిఖార్జున ఖార్గెను ఏఐసిసి అధ్యక్షుడిగా నియమించిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నిధులు, నియామకాల కోసం సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే కేసీఆర్ ఆ లక్షా ్యనికి తూట్లు పొడిచాడన్నారు. గాంధీ అంటూ వెటకారం చేస్తున్న బీజేపీ గాంధీ లేకపోతే స్వాతంత్ర్యం వచ్చేదా అంటూ ఆయన ప్రశ్నించారు. పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మోతీలాల్, గాంధీ, మరెందరో త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం సాధ్యమయ్యిందన్నారు. మహత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. మోడీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షల నగదు జమ చేస్తామని చెప్పిన మాట ఏమైందని, ఆ డబ్బు ఎందుకు వేయడం లేదన్నారు. యువతకు ఉపాధి కల్పన ఏమయ్యింది అన్నారు. ఏడాదికి రెండు కోట్ల మందికి ఉద్యోగం కల్పిస్తామని చెప్పలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఇతర దేశాల్లో దాచిన నల్లధనాన్ని వెలికితీస్తానాని చెప్పిన మాటలు ఏమైపోయాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా బీజేపీ అమలుపరచలేదన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ఆదానీకి అమ్ముతున్నాడంటూ ఆయన విమర్శించారు. అల్లుడు వస్తే ఎక్కడ పండుకోవాలని అన్న కేసీఆర్ పేదలకు ఎందుకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదన్నారు. తుక్కుగూడ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. 1200 మంది త్యాగధనుల బలిదానం బాధను చూడలేకనే సోనియా గాంధీ వెంటనే తెలంగాణను ఇస్తున్నట్లు ప్రకటించి తెలంగాణ ఇచ్చిందన్నారు. పార్లమెంట్‌లో ఆంధ్రా నాయకుడు లగడపాటి రాజగోపాల్ మన తెలంగాణ ఎంపీలు పొన్నం ప్రభాకర్ గౌడ్, మధుయాష్కి, బలరాంనాయక్, రాజయ్యలు పెప్పర్ స్ప్రేకు గురైన కూడా తెలంగాణ కోసం పోరాడరాని ఆయన గుర్తు చేసారు. మోడీ, అమిత్ షా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఇందిరా గాంధీ ఇచ్చిన భూములను కేసీఆర్ అమ్మేస్తున్నాడని ఆయన ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి కేసీఆర్ ఉన్నాడని ఆయన ఫైర్ అయ్యారు. హోంగార్డులకు ఆరు నెలలు నుండి జీతాలు రాక ఆగమవుతున్నారని




ఆవేదన వ్యక్తం చేసారు. కేసీఆర్ ఇన్ని రోజులు చెప్పింది అబద్ధం అని తుక్కుగూడలో జరిగే సభలో సోనియా గాంధీ అసలు నిజం చెప్పబోతుందన్నారు. తెలంగాణ ఇస్తాను అన్నది తప్ప ఎలాంటి కండీషన్‌లు లేకుండానే స్వరాష్ట్ర కలను నిజం చేసిన మహనీయురాలు సోనియాగాంధీ అని ఆయన కొనియాడారు. రెండు సార్లు ప్రధాన మంత్రి అయ్యే అవకాశం సోనియాగాంధీకి ఉన్నప్పటికి కాకుండా డా.మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రి చేసిందన్నారు. ప్రతి బూత్ నుండి 20 మంది రావాలని ఆయన తెలిపారు. తుక్కుగూడ సభకు కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ భూక్య సరోజన, వల్లపు రాజు, నాయకులు వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

### టికెట్ ఎవరికచ్చిన గెలిపించాలి

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఇద్దరిలో ఏవరికి టికెట్ వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. టికెట్ విషయం మల్లిఖార్జున్ కార్గె, సోనియా గాంధీలు డిసైడ్ చేస్తారని ఆయన తెలిపారు. టికెట్ ఎవరికి ఇచ్చిన ఒకరికి ఒకరు సపోర్టు హస్తం జెండాను ఎగరవేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో వచ్చేది మన రాజ్యమే అన్నారు. మన రాజ్యం వస్తే ఎన్నో పదవులు వస్తాయన్నారు.

# ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి




**-ముందుగానే సంబంధిత పోలింగ్ కేంద్రాలు పరిశీలించాలి**

**-అనుమానితులను ముందుగానే బైండోవర్ చేయాలి**

**-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

సిద్దిపేట, సెప్టెంబర్ 14, మనం న్యూస్ ప్రతినిధిః రాబోయే ఎన్నికలలో అధికారులు పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించి సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. గురువారం త్వరలో జరగబోయే ఎన్నికల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని సెక్టార్ అధికారులు, రూట్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ నియోజకవర్గాల వారీగా సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు వేరువేరుగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెండు రోజులలో సంబంధిత పోలింగ్ కేంద్రాలను, బూత్‌లను సందర్శించి సమాచారం సేకరించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది తమ విధులు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సిపి శ్వేత మాట్లాడుతూ ఓటర్లను



ప్రభావితం చేసే వారిపై నిరంతరం నిఘా ఉంచా లన్నారు. ఫీల్డ్‌లెవల్‌లో అధి కారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించా లన్నారు. అనుమానితులపై నిఘా ఉంచి ప్రొసీజర్ ప్రకారం బైండోవర్ చేయాలన్నారు. 2023 ఎన్నికల నియా మవళి కి అనుగుణంగా ప్రతి ఒక్క రు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవా ల్, అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్‌రావు, ఆర్డీఓలు రమేష్‌బాబు, బెన్ షాలోన్, బన్సీలాల్, ఏసిపిలు ,నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారులు సురేందర్‌రెడ్డి, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్‌లో సెల్ఫ్ సెంటర్



## అనుమతినిచ్చిన జేఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు స్థానికంగా పరీక్ష రాయడానికి సెల్ఫ్ సెంటర్‌కు జేఎన్‌టియు అనుమతినిచ్చిటన్లు కళాశాల ప్రిన్సిపల్ డా. వి.పి. రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పరీక్ష రాయడానికి ఇతర కేంద్రాలకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో కళాశాలకు చెందిన ముగ్గురు బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు మృతి చెందిన సంఘటనను విసికి వివరించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్థానికంగానే సెల్ఫ్ సెంటర్ ఉంటే బాగుంటుందని ఇందూర్ కళాశాల మేనేజ్‌మెంట్ ఛైర్మన్ ప్రదీప్‌రెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపల్ డా. వి.పి. రాజులు జేఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ డా. కట్టా నరసింహారెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి ఇకపై యూనివర్సిటీ పరీక్షలన్నీ ఇందూర్ కళాశాలల్లోనే జరిగే విధంగా అనుమతులు ఇచ్చారని తెలిపారు.

## రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలన

### కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

### బీజేపి మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు కిషన్



దౌల్తాబాద్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అణిచివేత ధోరణితో నిరంకుశ పాలన సాగిస్తున్నారని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ బీఏపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి 24 గంటల దీక్షను చేస్తుంటే దీక్షను భగ్నం చేసి అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని, ఇలాంటి పరిపాలన ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగులు, ప్రజలు కేసీఆర్‌కు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొల్లం స్వామి, బీజేపి సీనియర్ నాయకులు భూపాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రాజిరెడ్డి, సత్యానారాయణ గౌడ్, రమేష్, సుచిత్ గౌడ్, శ్రీనివాస్, బోరింగ్ శ్రీను, ఆంజనేయులు, రమేష్, శ్రీకాంత్, సతీష్, రాజు, గణేష్, మరకంటి నర్సింలు, నరేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్




సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు చట్టబద్ధంగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ అన్నారు. గురువారం అంగన్‌వాడీల సమ్మెకు వారు సంఘీభావం ప్రకటించి సిడిపిఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె చేయనున్నామని పదిహేను రోజుల ముందుగానే అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చినప్పటికీ చర్చలు జరపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే సమ్మెకు వెళ్తే బెదిరింపులకు గురి చేస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ, యూనియన్ నాయకులు లక్ష్మి, భాగ్య, తిరుమల, అనిత, అంజమ్మ, శంకరమ్మ, రాధ పాల్గొన్నారు.



## విద్యాసంస్థల సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### గజ్వేల్ డిఎంకు బిసి సంఘం అధ్యక్షుల వినతి

కొండపాక, సెప్టెంబర్ 14, మనం న్యూస్: విద్యాసంస్థల సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి బస్సులు నడపాలని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య గురువారం గజ్వేల్ డిపో మేనేజర్ సురేఖకు వినతిపత్రం అందించారు. మండలంలోని లకుడారం కోలనివంపు, కాకులగడ్డ, ఐనాపూర్ తదితర గ్రామాల విద్యార్థులు గజ్వేల్‌లోని పలు విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్నారు. వీరికి ప్రతి రోజు పాఠశాలకు వెళ్లడం కోసం సమయానికి బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా సామె సానుకూలంగా స్పందించినట్లు ఐలయ్య తెలిపారు.

## సంఘం కోసం పాటుపడే వ్యక్తి సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు

### బిసి బహుజన సంక్షేమ సంఘం

### రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాపగిరి విజయ్‌కుమార్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: పదవులు లేకపోయినా సంఘం కోసం పాటుపడే వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు అని బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్షులు సింగోజు మురళీ కృష్ణ ఆచార్యులకు రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల నుండి సంఘం అభివృద్ధి కోసం నిరంతరం మురళీకృష్ణ ఆచార్యులు పని చేస్తున్నారని, నేటి వరకు వారి సేవలను ప్రత్యక్షంగా, పరోక్షంగా చూస్తూనే ఉన్నామన్నారు. తాను సమాజంలో జర్నలిస్టుగా సేవలందిస్తూనే యో, కుల సంఘంలో, బిసి సంఘాల్లో కూడా సేవలందిస్తూ తనదైన పాత్ర పోషిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా తనను తాను నిరూపించుకుంటూనే ఉన్నారన్నారు. మురళీకృష్ణ ఆచార్యుల నిస్వార్ధ సేవను గుర్తించి ఆయనను ఈ సంవత్సరం ప్రథమార్ధంలో బిసి బహుజన సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా నియమించామన్నారు. ఇలాంటి నిస్వార్ధపరుడికి వివిధ అవార్డులు, పురస్కారాలు రావడం అభినందనీయమన్నారు. దొడ్డి కొమురయ్య



చిత్ర నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్గా నియమితులైన మురళీకృష్ణ ఆచార్యులకు నేడు ఆత్మీయ సత్కారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సామలేటి లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్, రజక,నారోజు వెంకటాచారి, విశ్వకర్మ , చెల్లాపు,ం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె



దౌల్తాబాద్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సరైన వేతనం చెల్లించాలని సిఐటియు యూనియన్ అంగన్‌వాడి అధ్యక్షురాలు లక్ష్మి కోరారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నాలుగవ రోజు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి కార్యకర్తలు చేపడుతున్న నిరవధ సమ్మె నాలుగవ రోజుకు చేరిందని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఐసిడిఎస్‌లో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లు కార్యకర్తకు రూ. 10 లక్షలు, ఆయాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానా, ప్రతిభ, రామ గిరిజ, ఏసుమణి, కవిత, అరుణ, శ్యామల, ఇంద్ర, మంజుల, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



కొండపాక, సెప్టెంబర్ 14, మనం న్యూస్: కొండపాక గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బిఆర్‌ఎస్ నాయకులు బాలచందర్ గౌడ్ గురువారం అందజేశారు. కొండపాక గ్రామానికి చెందిన అంబటి శిరీషకు రూ. 60 వేలు, సుగుణకు రూ. 22500, నారాయణకు రూ. 32500ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బాలచందర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం ఆర్‌ఎఫ్ పేదలకు వరంలాంటిదని పేర్కొన్నారు. లబ్ధిదారుల పక్షాన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సింగాటం రాములు గౌడ్, మారమైన రాములు గౌడ్, ఆదినారాయణ గౌడ్, కిషన్ గౌడ్, పోతుగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ముందస్తు సమాచారం ఇవ్వాలి

**గణేష్ నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి**

**సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత**



సిద్దిపేట, సెప్టెంబర్ 14, మనం న్యూస్ ప్రతినిధిః వినాయక చవితి పురస్కరించుకొని గణేష్ ఉత్సవాల నిర్వాహకులు విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ముందుగా పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద భద్రత, బందోబస్తు నిర్వహణ కోసమే ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టడం జరిగిందని, గణేష్ మండప నిర్వాహకులు ముందుగా తప్పనిసరిగా తమ వివరాలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే రూమర్స్, వదంతులను నమ్మవద్దని, సందేహాల నివృత్తికై సంబంధితి పోలీస్ స్టేషన్ గానీ, డయల్ 100 లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 67100 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. గణేష్ నిమజ్జన ఉత్సవాలను ప్రజలంతా శాంతియుతంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు.

## చార్వాక కుమార్‌కు ఉపాధ్యాయ రత్న అవార్డు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని చార్వాక మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చార్వాక కుమార్ ఉపాధ్యాయ రత్న అవార్డు అందుకున్నారు. గురువారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో బిసి కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, కాళోజి అవార్డు గ్రహీత జయరాజ్‌ల చేతుల మీదుగా తెలుగుభాష ఉత్తమ ఉపాధ్యాయరత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చార్వాక కుమార్ మాట్లాడుతూ తెలుగుభాష దినోత్సవాన్ని పుర స్కరించుకొని గత పదిహేను సంవత్సరాలుగా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంతోపాటు వివిధ సేవా కార్యక్రమాలు చేయడం పట్ల తనకు అవార్డు అందించడం జరిగిందన్నారు. తనకు అవార్డు అందించడం పట్ల సమాజంలో మరింత బాధ్యత పెరిగిందని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తానన్నారు.

## దమ్మక్కపల్లికి జిల్లా ఉత్తమ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు



కొండపాక, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః కొండపాక మండలం ధమ్మక్కపల్లి గ్రామపంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డుకు ఎంపికైంది. 2023 సంవత్సరానికి గాను గ్రామాల్లో చేపట్టిన కనీస వసతులు, పారిశుద్ధ్యంపై అవగాహన తదితర అంశాలపై సర్వే నిర్వహించి ఆయా గ్రామాలను ఎంపిక చేశారు. ఇందులో దమ్మక్కపల్లి గ్రామం జిల్లా స్థాయిలో ఉత్తమ సర్వేక్షన్ గ్రామంగా ఎంపికైంది. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా సర్పంచ్ నీల మల్లేశం అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, ఎంపిటిసి ఆరుట్ల లక్ష్మి కనకయ్య, ఎంపిడిఓ రాంరెడ్డి, ఎంపిఓ వీర రాజు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, అంగన్‌వాడి టీచర్, ఆశ వర్కర్ వెలుగు సిఏ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను చిన్నప్పటి నుండే సన్మార్గంలో నడిపించాలి

**ఈనెల 17న మాతృమూర్తులతో వర్క్‌షాప్**

**సరస్వతి విద్యాపీఠం మాతృమండలి సభ్యులు**




సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః సమాజంలో అసాంఘిక కార్యక్రమాలు అధిగమించడానికి పిల్లలను చిన్నప్పటి నుండే సన్మార్గంలో పెంచడం ఎంతో ముఖ్యమని సరస్వతి విద్యాపీఠం మాతృమండలి సభ్యులు అనిత అన్నారు. గురువారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సమకాలీన పరిస్థితుల్లో పిల్లలు చెప్పిన మాట వినకపోవడం పరిపాటిగా మారిందని, ఎంతో మంది మాతృమూర్తులు కలత చెందుతున్నారన్నారు. తల్లి, ఒడి, దేవుని గుడి, చదువుల బడి ఈ మూడు భారతీయుల శ్రద్ధా క్షేత్రాలని, విదేశీ దాడుల వల్ల ఈ మూడు ధ్వంసం కావడంతో సమాజంలో అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి మాతృమండలి ఆధ్వర్యంలో సిద్దిపేటలో మాతృమూర్తులతో ఈనెల 17న ఉదయం 10 గంటలకు కొండాభూదేవి గార్డెన్‌లో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్‌రెడ్డి పాల్గొని మాతృమూర్తులకు పిల్లలను పెంచడంలోని మెలకువలు నేర్పిస్తారన్నారు. ఈ వర్క్‌షాప్‌లో సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**మెయిన్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేయడం పట్ల హర్షం**




మిరుదొడ్డి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః మినీ అంగన్‌వాడి టీచర్లను మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ జిఓ జారీ చేయడం పట్ల సిద్దిపేట జిల్లా మినీ అంగన్‌వాడి టీచర్స్ అధ్యక్షురాలు కవితతోపాటు అంగన్వాడి టీచర్లు నాగలత, కల్పన, సుజాత, సరిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని మంత్రి హరీష్‌రావు క్యాంప్ కార్యాలయం ముందు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వరలక్ష్మి సారథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రాల ద్వారా విన్నవించడం ద్వారా రాష్ట్రంలో ఉన్న 3989 మంది మినీ అంగన్‌వాడి టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్‌వాడి టీచర్లుగా అప్‌గ్రేడ్ చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మినీ అంగన్‌వాడి టీచర్లు సరిత, బాలమణి, నాగమణి, లక్ష్మి, సంధ్య, శారద, రాజేశ్వరి, ప్రేమ, సరోజతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం అందుకున్న భూంపల్లి సర్పంచ్

మిరుదొడ్డి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః స్వచ్ఛతలో తన సత్తాను చాటుకున్న అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమాల్లో భాగంగా గ్రామాలను సంపూర్ణ స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో పారిశుద్ధ్య మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని రూపొందించి గ్రామాలు, జిల్లాలకు ర్యాంకులు ఇవ్వడంతో స్నేహపూర్వకమైన పోటీ వాతావరణం పెంపొందించి గ్రామాలను సంపూర్ణ గ్రామాలుగా మార్చడం జరుగుతుంది. పారిశుద్ధ్యం, తడి, పొడి చెత్త నిర్వహణలో రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా రికార్డులకెక్కింది. 2023 సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్‌లో జిల్లా ర్యాంకులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పోటీ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో గ్రామాలకు కూడా ర్యాంకులు ప్రకటించింది. గ్రామాలను మూడు కేటగిరీలుగా వర్గీకరించారు. 2 వేల జనాభా కలిగిన గ్రామాలను మొదటి కేటగిరీలో, 5 వేల జనాభా గ్రామాలను రెండవ కేటగిరీలో, 5 వేల పైబడిన జనాభా కలిగిన గ్రామాలను మూడవ కేటగిరీగా గుర్తించారు. ఇందులో భాగంగా రెండవ కేటగిరీలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భూంపల్లి గ్రామం ఎంపికైంది. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి మంత్రి హరీష్‌రావు భూంపల్లి సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి వెంకటయ్యలకు శాలువా కప్పి సన్మానించి అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉమారాణి బాలా గౌడ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఆశా వర్కర్లతోపాటు ఎంపిడిఓ రాజిరెడ్డి, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, తెరాస జిల్లా నాయకులు లింగంతోపాటు మిరుదొడ్డి మండల తెరాస నాయకులు తదితరులు ఉన్నారు.



# రెవెన్యూ డివిజన్ సాధనలో కలిసిరాకపోతే ప్రాంత ద్రోహులే

**జేఏసి నియోజకవర్గ కాంగ్రెస్ నాయనాయకులు బాలరాజు**



చేర్యాల, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి రాకపోతే వారు చేర్యాల ప్రాంత ద్రోహులుగా మిగిలిపోతారని జేఏసి నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామడుగు బాలరాజు, కాంగ్రెస్ మద్దూరు మండల సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనక చంద్రంలు అన్నారు. రవెన్యూ డివిజన్ సాధనకై జేఏసి చేస్తున్న దీక్షలు గురువారం నాల్గవ రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన చేర్యాల ప్రాంతానికి తీరని నష్టం జరుగుతున్నా స్థానిక అధికార పార్టీ నేతలు రెవెన్యూ డివిజన్ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తూ చేర్యాల ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారన్నారు. రెవన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మంత్రి హరీష్‌రావు, సీఎం కేసీఆర్‌లను ఒప్పించి డివిజన్ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టడానికి వెనుకాడబోమన్నారు. అంతకుముందు దీక్షలో కూర్చున్న వారికి జేఏసి ఛైర్మన్ డా. పరమేశ్వర్, జేఏసి కో ఛైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, నియోజకవర్గ నాయకులు అందె అశోక్, తడక లింగం, బిజ్జ రాము జేఏసి కండువా కప్పి దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో మద్దూరు మండల కాంగ్రెస్ బిసి సెల్ మండల అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బియ్య రమేష్, దండ్ల కనకయ్య, ఎండి. ఖాజాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

చేర్యాల, సెప్టెంబర్ 14, మనం న్యూస్: కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కోరారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో చేర్యాల పట్టణ గౌడ్ సంఘం అధ్యక్షులు అంబాల బుచ్చి రాములు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది చనిపోవడం, కాళ్లు చేతులు విరగడం తోపాటు పలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కావున ప్రభుత్వం గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని, ద్విచక్ర వాహనాలు , 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికల్లో కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 22వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు గీత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెజికెఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేరిండ్ల శ్రీనివాస్, చెక్కిల్ల కనకయ్య అంబయ్య, నాగులు, పచ్చిమడ్ల



వెంకటయ్య,బి ఒంగోని భాస్కర్, బుడిగె వెంకటేష్, గుడాల గణేష్, బూరగోని శ్రీనివాస్, పచ్చిమడ్ల సిద్ధిరాములు, బుడిగె శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం

### నిధుల మంజూరు పట్ల నాయకుల హర్షం



కొండపాక, సెప్టెంబర్ 14, మనం న్యూస్: కొండపాక మండలం వెలికట్ట గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు గాను సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ఫ్లెక్సీలకు వెలికట్టలో గురువారం బిఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ మాట్లాడుతూ గ్రామాల రూపురేఖలు మార్చడానికి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమ్ముల రమేష్, రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ రాగుల దుర్గయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, పిఏసిఎస్ డైరెక్టర్ సురేందర్, ఉపసర్పంచ్ కార్తీక నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, ఏపియం శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

### విఓఏలకు అంగన్‌వాడి సెంటర్ల బాధ్యత అప్పగింత



దౌల్తాబాద్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ మేరకు అంగన్‌వాడి సెంటర్లను గ్రామాల్లోని విఓఏలకు అంగన్‌వాడి సెంటర్ల బాధ్యతలను అప్పగించినట్లు సూపర్‌వైజర్ అనురాధ, గిరిజ తెలిపారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని దౌల్తాబాద్ సెంటర్‌లు, ఇందుప్రియాల్ సెక్టార్‌లోని అంగన్‌వాడి కేంద్రాలను విఓఏలకు అప్పగిస్తున్నట్లు వారు తెలిపారు. అంగన్‌వాడి టీచర్లు నిరవధిక సమ్మెలో ఉన్నందున్న చిన్న పిల్లలకు ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలికంగా బాధ్యతలను ఇచ్చామని వారు తెలిపారు. ప్రతి గ్రామంలో అంగన్‌వాడి సెంటర్లను విఓఏలు, పంచాయతీ సెక్రటరీలు బాధ్యతగా తీసుకొని యథావిధిగా నడిపించాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి, పంచాయతీ సెక్రటరీ యాదగిరి, విఓఏ రజితలు మూసి ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని తెరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించే వరకు ఇలాగే కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు






తొగుట, సెప్టెంబర్ 14, మనం న్యూస్: తొగుట మండలంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు గురువారం పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. తొగుట మండల కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకులు కొమ్మెర పద్మాకర్‌రెడ్డి చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీజేపీ కార్యకర్త నార్లాపురం హరీష్‌గౌడ్‌కు యాక్సిడెంట్ కావడంతో పరామర్శించి ధైర్యం అందించారు. అనంతరం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన గణపతి నరేష్ చనిపోవడంతో నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై తొగుట మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడి టీచర్లకు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల పార్టీ అధ్యక్షులు చిక్కుడు చంద్రం, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి, గుడికందుల ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు ఆంజనేయులు, బాల్‌రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కొమ్ము కర్ణాకర్, మురళి, శ్రీనివాస్, తిరుపతిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సోలిపేట సతీష్‌రెడ్డి పరామర్శ



దుబ్బాక, సెప్టెంబర్ 14, మనం న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని పలు కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మున్సిపల్ పరిధిలోని మండల నర్సింలు కుమారుడు రిత్విక్ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. రిత్విక్ మృతి పట్ల ఆయన వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా తిప్పని నర్సింలు, పిఏసిఎస్ డైరెక్టర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటానని, బిఆర్ఎస్ పార్టీ తరుపున తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని ధైర్యం కల్పించారు. ఆయన వెంట నాయకులు ర్యాకం శ్రీరాములు, ఆస రాజశేఖర్, పెంటి కిషన్,రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

### -మైనర్లు వాహనాలు నడపరాదు

### -సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల దశ నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. కారణం లేని మరణం ఒక్క రోడ్డు ప్రమాదమేనని రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డులు, సలహాలు, సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపవద్దని, పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు పార్క్ చేయాలని, పోలీస్ శాఖ వారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా మైనర్లు




వాహనాలు నడపరాదని, అందుకు ప్రోత్సహించినట్లయితే తల్లిదండ్రులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల




ప్రిన్సిపల్ బాల ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో ఏం జరుగుతోంది



**అవినీతి ఆరోపణలతో ఒకరిపై ఒకరు దూషణలు**

**ఆలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న**

**ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యుల ప్రవర్తన**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మల్లన్న భక్తులు**

కొమురవెల్లి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో వివాదాలు చుట్టుముట్టాయి. అధికారులు, పాలకమండలి చైర్మన్ మధ్య సయోధ్య కుదరక ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో నియమించలేదని కొమురవెల్లి గ్రామానికి చెందినన లుగురు ఈఓ బాలాజీ, చైర్మన్ బిక్షపతి ముందు పెట్రోల్ డబ్బాలతో హల్‌చల్ చేశారు. ఆ వివాదం సద్దు మనగగానే పారిశుధ్య కార్మికులు రెగ్యులర్ చేయాలని రాజగోపురం ముందు నిరసన వ్యక్తం చేశారు. వారిని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సముదాయించారు. ఆ తర్వాత రోజునే ఆలయంలో నిఘా వ్యవస్థ కోసం ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ధ్వంసం చేశారని ఆలయ చైర్మన్ బిక్షపతి ఏఈఓ అంజయ్యపైన ఆరోపణలు చేశారు. ఇలా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కొమురవెల్లి మల్లన్న ఆలయ ప్రతిష్టను దిగజార్చే విధంగా చేస్తున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మల్లన్న ఆలయంలో జరుగుతున్న అవినీతి ఆరోపణలు కావాలనే రాజకీయం చేస్తున్నారని కొంతమంది వాదన. చైర్మన్ అవినీతికి పాల్పడ్డారని, ఆలయ ఉద్యోగుల్లో చాలా మంది దగ్గర ఆలయ అభివృద్ధి కోసం చేసే పనుల్లో కాంట్రాక్టర్‌ల వద్ద డబ్బులు వసూలు చేసి నాణ్యత లేకుండా పనులు నిర్వహిస్తున్నాడని గతంలో సిపియం పార్టీ నాయకులు ప్రశ్నించారు. అయినా కూడా మల్లన్న ఆలయంలో జరిగే అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ జరిగిందని గ్రామస్తులు, మల్లన్న భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ కమీషనర్ స్పందించి మల్లన్న ఆలయంలో జరుగుతున్న అవకతవకలపై దర్యాప్తు జరిపించి తగిన వారిపైన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడలు

### విజేతలకు బహుమతుల ప్రదానం





దౌల్తాబాద్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా నిర్వహించిన ఎస్‌జిఎఫ్ క్రీడలు గురువారం ముగిసాయి. దౌల్తాబాద్ మండలం లింగరాజుపల్లి ఎంజేపి బాలుర పాఠశాలలో మండల వ్యాప్తంగా రెండవరోజు బాలికల క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడల్లో 200 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఎంఈఓ నర్సవ్వ తెలిపారు. గురువారం అండర్ 17 వాలీబాల్ ఎంజేపి బాలికల పాఠశాల షేర్‌పల్లి గెలుపొందగా, రన్నర్‌గా దౌల్తాబాద్ బాలికల జెడ్పీహెచ్‌ఎస్, అండర్ 17 కబడ్డీ ఎంజేపి షేర్‌పల్లి నిలవగా రన్నర్‌గా కేజిబివి పాఠశాలలు గెలుపొందాయి. అదేవిధంగా అండర్ 17 ఖో ఖోలో దౌల్తాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందగా రన్నర్‌గా జెడ్పీహెచ్‌ఎస్ బాలికలు నిలిచారు. అండర్ 14 కబడ్డీలో దౌల్తాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందగా, కేజిబివి విద్యార్థులు రన్నర్‌గా నిలిచారు. అండర్ 14 ఖో ఖోలో మోడల్ స్కూల్ విద్యార్థులు నిలవగా జెడ్పీహెచ్‌ఎస్ బాలుర విద్యార్థులు, అండర్ 14 మోడల్ స్కూల్ విద్యార్థులు, అండర్ 14 రన్నరప్‌గా జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు గెలుపొందినట్లు పిడి వెంకట్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలో కూడా నైపుణ్యం కలిగి ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఖాళీలకు ప్రవేశాలు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు, బాలురకు సంబంధించిన ఎస్సీ విద్యార్థులకు మాత్రమే 5, 6, 7, 8, 9 తరగతులలో ఖాళీ సీట్లకు ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు మెదక్ ఈస్ట్ రీజియన్ ప్రాంతీయ సమన్వయకర్త నిర్మల గురువారం తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు స్పాట్ అడ్మిషన్‌లు జరుగుతాయని, 12 గంటల తర్వాత సీట్ల కేటాయింపు ఉంటుందని, ఆసక్తి గల ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః దుబ్బాక పట్టణ కేంద్రంతోపాటు దుబ్బాక మండల పరిధిలోని పలువురు కుటుంబాలను ఎమ్మెల్యే రఘునందన్‌రావు గురువారం రోజున పరామర్శించారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్ బీజేపి నాయకులు జిల్లెల నర్సింలు మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సింలు పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దుబ్బాక పట్టణానికి చెందిన మండల నర్సింలు కుమారుడు, బీజేపి సీనియర్ నాయకులు బట్టు రమేష్ వదినమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వారి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని 15వ వార్డుకు చెందిన గన్నె రమేష్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పోషకాహారం తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## సీఎం కేసీఆర్‌కు మద్ధతుగా సింగాటం గౌడ సంఘం ఏకగ్రీవ తీర్మానం



గజ్వేల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః గజ్వేల్ మండలం సింగాటం గౌడ సంఘం సభ్యులు సీఎం కేసీఆర్‌కు మద్ధతు తెలుపుతూ గురువారం ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ మేరకు స్థానిక ఎల్లమ్మ దేవాలయం వద్ద సమావేశం నిర్వహించి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో అండగా ఉంటామని, సీఎం కేసీఆర్ మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకంటామన్నారు. ఈ కార్యక్రమంలో సింగాటం గౌడ సంఘం అధ్యక్షులు కీసర మసీదుకాడి బిక్షపతి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కీసర లింగ గౌడ్, పెద్దల నరసగౌడ్, కీసరి యాద గౌడ్, కె. ప్రహ్లాద్ గౌడ్, కె. గంగాధర్ గౌడ్, కె. నగేష్ గౌడ్, కె. శ్రీనివాస్ గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సాయి కుటుంబానికి ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి ఆర్థిక చేయూత



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్‌ఎస్ యువ నాయకులు సాయికుమార్ మృతి చెందడం పట్ల బిఆర్‌ఎస్ మహిళ అధ్యక్షురాలు, ఎంపిటిసి కవిత శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాయి మరణం తీరని లోటని, వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. పార్టీలో నిరంతరం చురుకైన కార్యకర్తగా పేరు తెచ్చుకున్నాడన్నారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం అందించాలని ఆకాంక్షించారు. వారి వెంట మండల కోఆప్షన్ ఎక్బాల్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, వార్డు సభ్యులు కొంపల్లి మహేష్, బత్తిని శ్రీనివాస్, పాండవుల ప్రశాంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యజ్ఞంకు విరాళం అందించిన జుబేర్ పాషా



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న విశ్వకర్మ యజ్ఞంకు బిఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జుబేర్ పాషా గురువారం వారి నివాసంలో విశ్వకర్మ సభ్యులకు రూ. 21 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం రోజు విశ్వకర్మ యజ్ఞం నిర్వహించడం అభినందనీయమన్నారు. సీఎం కేసీఆర్ విశ్వకర్మల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారన్నారు. గజ్వేల్‌లో విశ్వకర్మలు నూతనంగా నిర్మించే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి తనవంత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం పట్టణ అధ్యక్షులు గడియారం వెంకటచారి, ప్రధాన కార్యదర్శి విఠలాచారి, కోశాధికారి అరుణోజు లక్ష్మీ నరసింహచారి, ఆర్ అండ్ ఆర్ కాలనీ, పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

# సిద్దిపేట నిత్య నూతనం





## సిద్దిపేట నిత్య నూతనం
## చెత్త నిర్వహణ భేష్
## స్వచ్ఛత, ఆరోగ్యం అన్నింటికీ ఆదర్శం
## రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీభాయ్

సిద్దిపేట, సెప్టెంబర్ 14, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట అభివృద్ధి అంటే నూతన ఆవిష్కరణలకు ఒక వేదిక అని, సిద్దిపేటలో జరుగుతున్న అభివృద్ధి రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తోందని రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీభాయ్ అన్నారు. గురువారం సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రైతు బజార్, బుస్సాపూర్ బయో గ్యాస్ ప్లాంట్, స్లాటర్ హౌజ్‌లను సిద్దిపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సమీకృత మార్కెట్‌లోని వెజ్, నాన్‌వెజ్, ఫిష్ కాంప్లెక్స్‌లలో కలియ తిరుగుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మార్కెట్‌లో జరుగుతున్న లావాదే వీలు, రిటైల్ వ్యాపారస్తులు అమ్మే విధానాన్ని అమ్మి తెలుసుకున్నారు. మార్కెట్ ఆవరణలోని పరిశుభ్రత,



అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు బజార్‌లో రైతులతో కాసేపు ముచ్చటించి అక్కడ అందుతున్న వసతుల గురించి ఆరా తీసారు. ప్లాస్టిక్‌పై ప్రజల్లో కల్పిస్తున్న అవగాహన, ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ బట్ట సంచుల వాడకంపై రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు, కౌంటర్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుబజార్‌లోని బయో గ్యాస్ సేవలను పదిహేను రోజుల్లోగా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బుస్సాపూర్‌లో బయోగ్యాస్ ప్లాంట్‌ను సందర్శించి బయోగ్యాస్ తయారీని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇర్కోడ్‌లోని స్లాటర్ హౌజ్‌ను సందర్శించారు. స్లాటర్ హౌజ్‌లో చెడు మాంసంతో తయారు చేసే బయో గ్యాస్‌ను పరిశీలించారు. సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రతి రోజు ఉదయాన్నే ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తబండి ద్వారా చెత్తను సేకరించి తడి, పొడి హానికర చెత్తలను వేరు చేసి తడి చెత్తతో గ్యాస్ తయారు చేసి కమర్షియల్ వాడకం పట్ల అది అభివృద్ధికి సార్ధకత అని ఆమె అన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు చొరవతో జరుగుతున్న



అభివృద్ధి పట్టణ పరి శుభ్రత ఇతర ప్రాంతాలకు ఆదర్శమన్నారు. అధికారుల చొరవ, ప్రజాప్ర తినిధుల పర్యవేక్షణ, ప్రజల సహకారంతో సిద్దిపేట జిల్లా ఇతర ప్రాంతాలకు ఆదర్శం గా నిలుస్తుందన్నారు. తరాలు బాగుండాలంటే ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధ, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పిస్తూ స్టీల్ బాక్స్‌లను, బట్ట సంచులను ఇంటి వద్ద నుండే తెచ్చుకునేలా ప్రజలలో అవగాహన కల్పించడం గొప్ప విషయమన్నారు. సమీకృత మార్కెట్‌లో అందుతున్న సౌకర్యాలు ఇటు ప్రజలకు, అటు రైతులకు, మార్కెట్‌లోని అడ్తిదారులకు మేలు చేస్తుందన్నారు. ఒకే చోట అన్నీ లభ్యమవడంతో ప్రజలకు కూడా అనుకూలంగా ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సమీకృత మార్కెట్‌ను నిర్మించి అన్ని రకాల వసతులను కల్పించడం మంత్రి హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధ, మార్కెట్ ఛైర్మన్ పరిశీలనలో సమీకృత మార్కెట్ బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ మార్కెటింగ్ లక్ష్మణుడు, డిప్యూటీ డైరెక్టర్ పద్మహర్ష, బయోగ్యాస్ సైంటిస్ట్ గంగాద్రి రావు, డిఈ మహేందర్, డిఎంఓ నాగరాజు, స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దరిపల్లి శ్రీనివాస్, హేమంత్, సత్యంరెడ్డి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



గజ్వేల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్కు చౌరస్తా వద్ద గురువారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో గంజి లక్ష్మయ్య ఝాన్సీలక్ష్మి సౌజన్యంతో వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సుమారు 300 మందికి అన్నదానం నిర్వహించారు. నాచారం దేవస్థాన డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, అమావాస్యనాడు అన్నదానం చేస్తే పితృదేవతలకు ఆత్మశాంతి చేకూరుతుందన్నారు. నేడు పొలాల అమావాస్య పురస్కరించుకొని ఆర్యవైశ్య నాయకులు గంజి లక్ష్మయ్య ఝాన్సీ లక్ష్మీబాయి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమవాస్య అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అత్తెల్లి లక్ష్మయ్య, తోట బిక్షపతి, కైలాస ప్రభాకర్, నాగేందర్ కల్లూరి సత్యనారాయణ, రుక్మయ్య, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, ఉమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కాలనీని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న ఛైర్మన్, కమీషనర్

గజ్వేల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః గజ్వేల్‌ల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని జర్నలిస్టు కాలనీని గురువారం స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఎన్.సి. రాజమౌళి గుప్త, మున్సిపల్ కమీషనర విద్యాధర్, ఏఈ శ్రీధర్‌రెడ్డి, శానిటేషన్‌ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలోని జర్నలిస్టులు తమ కాలనీలో ఎదుర్కొంటున్న డ్రైనేజీ, శానిటేషన్ తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా మున్సిపల్ ఛైర్మన్, కమీషనర్ క్షేత్ర స్థాయిలో కాలనీలో సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాలనీలో జిమ్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటడానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సత్యనారాయణరావు, జమీల్, జగన్, కిరణ మధు, శ్రీను, యుజిడి సూపర్‌వైజర్‌లు అంజిరాజ్, వేణు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సంస్కరణలు అమలు చేయాలి

## దళితులకు మూడెకరాల భూమి కేటాయించాలి
## సామాజిక పరివర్తన యాత్ర నాయకుల డిమాండ్




దుబ్బాక, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః రాష్ట్రంలో భూ సంస్కరణలు అమలు చేసి భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని సామాజిక పరివర్తన బృందం నేతలు డా. కుమార్, పి. శంకర్ డిమాండ్ చేశారు. డిబిఎఫ్, రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘ్ లాద్వర్యంలో ఐదవ రోజు పాదయాత్ర దుబ్బాక మండలం ఎనగుర్తి, బొప్పాపూర్, ఆకారం, రఘోత్తంపల్లిలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు భూ పంపిణీ చేయకుండా భూ సంస్కరణలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దళితులకు మూడెకరాల భూమి పథకాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం భూములను వంద కోట్లకు ఎకరాకు అమ్ముకోవడమే అభివృద్ధిగా మాట్లాడడం తగదన్నారు. వ్యవసాయం మీద ఆధారపడి 9 లక్షల మంది దళిత కుటుంబాలు జీవిస్తున్నారని, వారికి భూమి లేక కూలీలుగా పని చేయల్సిన పరిస్తితి దాపురించిందన్నారు. బిసి కుల గణనన చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎనగుర్తి, ఆకారం గ్రామాల్లో పాఠశాలలను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, ప్రభుత్వం విద్యార్థులకు కనీస సౌకర్యాలు, ఉపాధ్యాయుల భర్తీ వెంటనే చేపట్టాలన్నారు. ఈ యాత్రలో ఆర్ఎంఎస్ నేత సురేందర్‌సింగ్, నాయకులు దుబాసి సంజీవ్, దాసరి ఏగొండ స్వామి, బ్యాగరి వేణు,గుండా శంకర్, నాగభూషణం, కమలం వెంకట్‌స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ మాఫియాతో భ్రష్టు పట్టిస్తున్న లక్డారం

**-పట్టించుకోని కాలుష్య నియంత్రణ మండలి**

**-ఓవర్ లోడ్ లారీలను వెంటనే సీజ్ చేయాలి**

**-క్రషర్లను ఆపివేయాలంటూ గ్రామస్తుల ఆందోళన**

పటాన్‌చెరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామంలోని మైనింగ్ మాఫియాతో గ్రామాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని క్రషర్ యాజమాన్యంపై లక్డారం గ్రామస్తులు రహదారిపై ధర్నా నిర్వహించారు. వాయు కాలుష్యం, జల కాలుష్యంతో రోగాల బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు అర్థరాత్రి వేళలో చాలా వేగంగా దూసుకెళ్లడంతో ఒకరిద్దరు మృతి చెందిన సంఘటన కూడా చోటు చేసుకుందని, మైనింగ్ కాలుష్య నియంత్ర మండలికి, ఎమ్మెల్యే దృష్టికి





తీసుకువెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో గురువారం లక్డారం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి తమకు న్యాయంజరిగే వరకు క్రషర్ యజమాన్యం దిగి వచ్చే వరకు తమ రాస్తారోకో నిర్వహిస్తామని, గ్రామం వెంబడి వచ్చే దారిలో ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేసే వారు రాత్రి సమయాల్లో ఇబ్బంది పడుతున్నారన్నారు.రోడ్డుకు ఇరువైపులా వీధి దీపాలు ఏర్పాటు చేసి రోడ్డు మధ్య స్పీడ్ బ్రేకర్ నిర్మించాలని, రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించాలని వారు కోరారు. రాస్తారోకో నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ గ్రామస్తులు క్రషర్ యాజమాన్యం దిగి వచ్చి హామీ ఇస్తే రాస్తారోకో విరమిస్తామని తెలిపారు.




## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

### ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి




సిద్దిపేట, సెప్టెంబర్ 14, మనం న్యూస్ ప్రతినిధిః ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని, ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి భావి తరాలు బాగుపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో 20 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించడం అభినందనీయమన్నారు. విద్యతోనే విలువ వస్తుందని, సమాజంలో విద్య వెలుగునిస్తుందన్నారు. విద్యావ్యవస్థ పటిష్టంగా ఉంటే అన్ని వ్యవస్థలు పటిష్టమవుతాయన్నారు. విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటే దాని ఫలాలు విద్యార్థులకు అందుతాయన్నారు. సన్మానం పొందిన ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఛైర్మన్ మంజుల మాట్లాడుతూ ఇతర వృత్తులతో పోలిస్తే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైందన్నారు. ఈ సంవత్సరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం, అందుకు తాను రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ – 2 అమర్‌నాథ్‌రావు, వై.వి. సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహానికి ఎండిఆర్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



పటాన్‌చెరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః పటాన్‌చెరు నియోజ కవర్గంలోని గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే ఈనెల 11వ తేదీన పటాన్‌చెరు బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని సుమారు 50 – 55 ఏండ్ల వయసున్న వ్యక్తి చనిపో యాడు. మృత దేహాన్ని పోలీస్ శాఖ వారి సమక్షంలో అంత్యక్రి యలు నిర్వహించమని ఎండిఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించగా తక్షణమే స్పందించిన ఫౌండేషన్ ఛైర్మన్ దేవేందర్‌రాజు ఆర్థిక సాయంతో అధ్యక్షులు మధుసూదన్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో సొంతవారే కరువైన సమాజంలో రాష్ట్రంలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో సమాజంలో ఏదో రకంగా సేవ చేయాలనే ఉద్దేశంతో సేవ చేస్తున్న ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారు చేస్తున్న సేవ మామూలు సేవ కాదని, సమాజం పట్ల సామాజికంగా ప్రతిష్టమైన బాధ్యత సేవ చేయాలనే ధృడ సంకల్పం, ఉత్సాహం వారిలో మెండుగా ఉందన్నారు. మానవసేవే మాధవసేవగా భావించి చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్‌వాడి టీచర్లను ఆయాలను రెగ్యులరైజ్ చేయాలి

### సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



పటాన్‌చెరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా పటాన్‌చెరు సిడిపిఓ కార్యాలయం ముట్టడి కార్యాక్రమానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ఉపాధ్యక్షులు మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు ఉన్నారని, గత 40 సంవత్సరాలుగా వారు పని చేస్తున్నారని, వీరందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. వారి సమ్మె డిమాండ్‌ల సాధన కోసం 14 రోజుల సమ్మె నోటీస్ ఇచ్చి తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు దిగిన విషయాన్ని గుర్తు చేశారు. కార్మిక చట్టాల ప్రకారం ప్రజాస్వామ్యబద్ధంగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారన్నారు. అధికారులు సెంటర్ల తాళాలు పగులగొట్టి టీచర్లను, హెల్పర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గ్రాట్యుటీ అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం అధికారులపై పోలీసులు కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌కింద టీచర్లకు రూ. 10 లక్షలు, ఆయాలకు రూ. 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలోప్రజలు ఓట్లు వేస్తేనే ప్రభుత్వం ఏర్పడ్డ విషయం మర్చిపోవద్దన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీతో వెంటనే చర్చలు జరపాలని, లేనిపక్షంలో ఛలో కలెక్టరేట్, హైదరాబాద్ కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరా ర్యాలీ నిర్వహించి సభను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వర్‌రావు, కోశాధికారి నర్సింహారెడ్డి, పటాన్‌చెరు రామచంద్రాపురంతోపాటు ఆయా మండలాల అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## పదవులు కాదు... ఆత్మాభిమానం ముఖ్యం

### అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నందారం నరసింహా గౌడ్



అమీన్‌పూర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వ నిధులతో పాటు నా సొంత నధులతో సైతం కాలనీల అభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వానికి పేరు తీసుకువచ్చేలా ఎంతగానో కృషి చేస్తున్నాను అని నరసింహా గౌడ్ అన్నారు. కానీ గత కొంత కాలంగా తనను అవమానించే విధంగా తనను, తన పదవిని అగౌరవ పరుస్తూ ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు వ్యవహరిస్తున్న తీరు తనను ఎంతగానో ఆవేదనకు గురి చేస్తుందన్నారు. నేను ఒక మున్సిపల్ వైస్ ఛైర్మన్ అని గుర్తింపు ఇవ్వకపోగా నాకు ఓట్లు వేసి కౌన్సిలర్‌గా గెలిపించిన వార్డులో సైతం నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వారి ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. నేనే ప్రాతినిధ్యం వహిస్తూ నన్ను గెలిపించిన ప్రజల ముందు అవమానపరుస్తూ అగౌరవపర్చాలని చూసుతన్నారని, నాకు ఎలాంటి పదవులు ముఖ్యం కాదని, ఆత్మాభిమానం చంపుకొని రాజకీయాలు చేయనని తెలిపారు. ఇప్పటి వరకు కేవలం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మీద ఉన్న అభిమానంతోనే లోటుపాట్లతోపాటు నాపై జరుగుతున్న వివక్షను సైతం సర్దుకొని ముందుకు సాగుతున్నానని, అయినప్పటికీ ఇప్పటి వరకు అనేక మానసిక ఒత్తిళ్లను భరించానన్నారు. ఇకపై సహించేది లేదని, నా ఓపికను పరీక్షించి చేతగానివాడిలా ఉన్నానని అనుకుంటున్నారని, ఇంకా సహించేది లేదని, ఇకపై ప్రోటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరించి నా విధులకు ఆటంకం కలిగిస్తున్న స్థానిక అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్ తెలిపారు.

# యువతను మోసం చేస్తున్న కేసీఆర్ సర్కార్

### -కిషన్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటు
### -బీజేపి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ః ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా తీరని అన్యాయం చేస్తుందని బీజేపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు సుభాష్‌రెడ్డి అన్నారు. బీజేపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 24 గంటల దీక్షను భగ్నం చేస్తూ అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం దుబ్బాక బస్టాండ్ సర్కిల్ వద్ద మున్సిపల్ అధ్యక్షులు సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపి శ్రేణులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు ఆంధ్రావాళ్ల పెత్తనం ఉంటే, నేడు తెలంగాణ సిద్ధించిన తర్వాత వారిని మించి, నిజాం నిరంకుశ పాలనను సైతం మైమరిచిపోయేలా సీఎం కేసీఆర్ నిరంకుశ త్వ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నేడు ఏ ఒక్కటి అమలు చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను తీవ్రంగా మోసం చేసిందని ఆరోపించారు. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్తూనే నియోజకవర్గానికి కేవలం కొంతమందికి మాత్రమే పథకాలు అందించి అందరికీ ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగ యువత కేసీఆర్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారన్నారు. రాష్ట్రంలో కిషన్‌రెడ్డి నాయకత్వంలో బీజేపి అధికారంలోకి రావడం ఖాయమని, బీజేపితోనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కావున యువత వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీజేపికి ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసే ప్రతిపక్ష పార్టీల నాయకులను అణచివేయాలని చూస్తే సహించేది లేదని, కేసులకు, బెదిరింపులకు బీజేపి భయపడదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దూలం వెంకట్ గౌడ్, నాయకులు సుంకు ప్రవీణ్, తొగుట రవిందర్, కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, మచ్చ శ్రీను, పుట్ట వంశీ, బాబు, సంజీవ్, బోయ రాజశేఖర్, శ్రీకాంత్, రమణారెడ్డి, పల్లె మనోజ్, గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**-సిద్దిపేటలో....** కేంద్ర మంత్రి, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమని, రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. శాంతియుతంగా 24 గంటల నిరుద్యోగ దీక్ష చేస్తున్న బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి దీక్ష భగ్నం చేసినందుకు నిరసనగా గురువారం సిద్దిపేటలోని బిజేఆర్ చౌరస్తా సీఎం కసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటినీ ఉంగలో తొక్కిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లయినా నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించలేదని, ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల వివక్ష చూపుతుందని మండిపడ్డారు. నిరుద్యోగుల గురించి ప్రశ్నిస్తుంటే కిషన్‌రెడ్డిని అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీతో 30 లక్షల మంది రోడ్డున పడ్డారని, నిరుద్యోగ యువతకు కేసీఆర్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు నిరుద్యోగులు సరైన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఉపేందర్‌రావు, పత్రి శ్రీనివాస్ యాదవ్, గుండ్ల జనార్ధన్, కొత్తపల్లి వేణుగోపాల్, తొడుపునూరి వెంకటేశం, గోనె మార్కండేయులు, చెంది సత్యనారాయణ, అంబటిపల్లి శ్రీనివాస్, దినేష్, శ్రీనివాస్‌రెడ్డి, కనకరాజు, వెంకట్, రాజు, యాదవ్ రావు, తాటికొండ శ్రీనివాస్, కృష్ణబోగి శ్రీనివాస్, అరుణరెడ్డి, పద్మ, సుగుణ, లత తదితరులు పాల్గొన్నారు.

**-కొండపాకలో...** నిరుద్యోగుల లక్ష్యాలను నెరవేర్చడం కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేస్తున్న దీక్షను భగ్నం చేసి ఆయనను అరెస్ట్ చేయడం సరైంది కాదని బీజేపి కొండపాక ఉమ్మడి మండల అధ్యక్షులు మన్నెం శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. దీక్షను భగ్నం చేయడంప్రభుత్వ కక్ష సాధింపు చర్య అన్నారు. శాంతియుతంగా దీక్ష చేస్తున్న కేంద్రమంత్రి అని కూడా చూడకుండా కనీస గౌరవ మర్యాదలు లేకుండా ఈడ్చుకెళ్లిన తీరు పోలీసులు అమర్యాదగా వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారికి అండగా నిలుస్తున్న బీజేపి నాయకులను నిర్భంధిస్తూ కేసులు పెట్టడం ప్రభుత్వ పిరికిపంద చర్య అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్‌కు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు.

**-గజ్వేల్‌లో...** రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కోసం పోరాటం చేస్తున్న కేంద్ర మంత్రి, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని అరెస్టును గజ్వేల్ బీజేపి పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బీజేపి గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్‌లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతియుతంగా దీక్షలు చేసుకునే హక్కు కూడా లేదా అని , ప్రతిపక్షాలకుబిఆర్ఎస్ పాలన, వ్యవహారం చూస్తుంటే నాటి నిజాం రాజాకార్లు గుర్తుకు వస్తుందన్నారు. ప్రజా గొంతులకు ఎక్కడికక్కడ అణిచివేయాలని సీఎం కేసీఆర్ చూస్తున్నారని, కానీ ప్రజలంతా ఇవి గమనిస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. కేసీఆర్‌ను గద్దెదింపి తన అహంకారాన్ని అణగదొక్కుతామన్నారు. బిఆర్ఎస్, పోలీసుల అరెస్టులు, బెదిరింపులకు బీజేపి భయపడదని, ప్రజల పక్షాన, నిరుద్యోగ యువతీ యువకుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్ గౌడ్, బిజేవైయం గజ్వేల్ మండల అధ్యక్షులు వేములవాడ మహేష్‌చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాశమైననవీన్ తదితరులు పాల్గొన్నారు.






**-పాపన్నపేటలో...** తెలంగాణ బీజేపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాపన్నపేట మండల కేంద్రంలో గురువారం మండల బీజేపి శాఖ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు సీఎం కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాపన్నపేట పోలీసులు ధర్నా స్థలానికి చేరుకొని ధర్నాను విరమింపజేసి వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు సంతోష్‌చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అణిచివేత ధోరణి ప్రదర్శిస్తుందని, పోలీసుల చేత దౌర్జన్యానికి పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కేసీఆర్ కుట్రలను గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, మాజీ ఎంపిటిసి చీకోడ్ రమణ, నాయకులు భాగేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.







